సరస్వతీదేవీగా భవానీమాత

అచ్చంపేటలో కన్యకాపరమేశ్వరీ ఆలయంలో సరస్వతీదేవీగా

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 20 : అచ్చంపేట పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారిని సరస్వతిదేవీగా అలంకరించారు. ఉదయం ఉత్సవ మూర్తులకు అభిషేకాలు మొదలుకొని పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన, హోమాలు నిర్వహించారు. ఉదయం ఉత్సవ మూర్తులకు చక్రస్నానాన్ని ఎంతో అంగరంగ వైభవంగా ఆలయ అర్చకుల మంత్రోచ్చారణతో ఆలయ ప్రాంగణంలోని కోనేరులో కార్యక్రమాన్ని నిర్వహించారని ఆలయ అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. సాయంత్రం కుంకుమార్చనల అనంతరం మహిళలు, చిన్నారులు బతుకమ్మ సంబురాలతో ఆడిపాడారు. అనంతరం శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం వివిధ రకాల పుష్పాలతో, విద్యుద్దీపాల అలంకరణలతో, సన్నాయి మేళాతాళాల నడుమ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాపిశెట్టి బాలరాజు, కోశాధికారి కామిశెట్టి శ్రీనివాసులు, కర్ణస్వామి, నరసింహారావు, మిర్యాల విజయకుమార్, కటకం భాస్కర్, చంద్రకుమార్, విశ్వేశ్వర్ నాథ్ ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సవ మూర్తుల చక్రస్నానంలో పాల్గొన్న ఆలయ సభ్యులు



లింగాల : అంబట్‌పల్లిలో...



ఉప్పునుంతలలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న భక్తులు

లింగాలలో..

లింగాల, అక్టోబర్ 20 : దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను మండలంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అంబట్‌పల్లిలో ఏర్పాటు చేసిన మండపంలో సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో సరస్వతీదేవీగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో విండో మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, ఫణీందర్‌గౌడ్, గిరిబాబు, పాల్గొన్నారు.

సరస్వతీదేవీగా..

ఉప్పునుంతల, అక్టోబర్ 20 : దేవీ నవరాత్రి ఉత్సావాల్లో భాగంగా 6వ రోజు శుక్రవారం అమ్మవారు మహా సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.మండల కేంద్రమైన ఉప్పునుంతల శివాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా శాలివాహనవాడ, బీసీ కాలనీ, గట్టుకాడిపల్లి, కంసానిపల్లి, వెల్టూర్, తాడూర్,మర్రిపల్లి తదితర గ్రామాల్లో అమ్మవారి మండపాల వద్ద భక్తులు పూజలను చేశారు.

బల్మూరులో

బల్మూరు,అక్టోబర్20: దేవీ నవరాత్రి ఉత్సావాల్లో భాగంగా శుక్రవారం లక్ష్మీదేవీగా అలంకరించారు. మండలంలో ఆయా గ్రామాల్లో భక్తులు ప్రత్యేక పూజలను చేశారు.

తండాలను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దే..

చారకొండలో గువ్వలకు మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

చారకొండ, అక్టోబర్ 20 : తండాలను ప్రత్యేక జీపీలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ అన్నారు. శుక్రవారం కమాల్‌పూర్ తండా, నూకలచింతవాడికతండాలో గువ్వలకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గిరిజన తండాలు అభివృద్ధికి నోచుకోలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రత్యేక జీపీలుగా ఏర్పాటు చేసిన తర్వాత అధిక నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో సర్పంచులు అలివేలు, రాజునాయక్, ఎంపీటీసీ లలితాబాల్‌సింగ్, మాజీ సర్పంచ్ రాంకొండ పాల్గొన్నారు.



పోటీలనుప్రారంభించి మాట్లాడుతున్న పీజేఆర్

క్రీడలు ఆరోగ్యానికి మంచిది

బల్మూరు, అక్టోబర్ 20 : క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మంచిదని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గోదల్‌లో పీజేఆర్ గ్రూప్ అధ్వర్యంలో క్రికెట్, వాలిబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. దసరా పండుగ సందర్భంగా పోటీలను నిర్వహించామన్నారు. క్రీడలతో ప్రశాంతగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో క్రీడకారులు రాజేశ్వర్ రెడ్డి, ముస్తాక్, నాగార్జున, సోమలింగం, ఎర్రయ్య, బంగారి, తదితరులు ఉన్నారు.

బెల్ట్ షాపులపై దాడులు..

పట్టుబడిన మద్యం సీసాలను చూపిస్తున్న సీఐ జనార్దన్

లింగాల, అక్టోబర్ 20 : మండలంలోని దారారంలో అక్రమంగా నడుపుతున్న బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ ఇంచార్జి సీఐ జనార్దన్ ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ ఇంచార్జి సీఐ మాట్లాడుతూ అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నిర్వహించవద్దన్నారు. ముఖ్యంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బెల్ట్ షాపులను నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో 48బీర్ బాటిళ్లు,12 క్వాటర్స్ పట్టుబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగాలక్ష్మి,పర్వతాలు,నాగరాజు,శ్రీనివాసులుపై అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సిబ్బంది కృష్ణ,నాగార్జున్,ఆంజనేయులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే విజయానికి నాంది

బల్మూరు, అక్టోబర్ 20 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే విజయానికి నాంది అవతున్నదని బీఆర్ఎస్ నాయకులు రాజేందర్‌గౌడ్, ప్రేమ్‌రావు, సూల్తాన్, చందు, ముస్తాక్, శ్రీను, నిరంజన్‌లు శుక్రవారం అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యేగా మూడోసారి గువ్వల బాలరాజు గెలువడం ఖాయమన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన గువ్వల గెలుపు ఎవరూ అపలేరని వారు సూచించారు.

ఆర్డీటీ ఆధ్వర్యంలో పూలమొక్కల పంపిణీ

మొక్కలకు నీరు పోస్తున్న దృశ్యం

అచ్చంపేరూరల్, అక్టోబర్ 20 : దసరా సందర్భంగా నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని అంకిరోనిపల్లి, చెన్నారం, సింగారం, ఉప్పునుంతల మండలం రాయిచెడ్, సీబీతండా, లత్తిపూర్ గ్రామాల్లో మహిళలకు ఇంటింటికి ఎనిమిది పూల మొక్కలను పంపిణీ చేసినటు నాగశ్రీ తెలిపారు. గులాబీ, బొండుమల్లే, నందివర్ధనం, మందారం, సువర్ణపుగన్నెరు, రాఖీక్రిపర్, గన్నెరు, పారిజాతం ఎనిమిది రకాల పూలమొక్కలను పంపిణీ చేసి వాటిని ఇంటి వాకిట్లలో నాటించి నీరు పోయించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీవో నరేష్, ఆర్డీటీ గ్రామ కమిటీ ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

వెల్దండ, అక్టోబర్ 20: అడుగుపిండి కలిపి అస్వస్థకు గురైన మహి ళ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన ఘటన మండలంలోని కొట్రలో చోటు చేసుకున్నది. కొట్ర గ్రామానికి చెందిన కావటి వరమ్మ(40) ఇటీవల వ్యవసాయ పొలంలో వేరుశన విత్తనాల కోసం తెచ్చిన అడుగు పిండిని కలిపింది. ఆ మందు కలపడంతో శ్వాసకు సంబంధించిన ఇబ్బందులతో తీవ్ర అస్వస్థకు గురైంది. కుటుంబ సభ్యులకు ఆమెను హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించి వైద్య సేవలు అందిస్తుండగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది.వరమ్మ మృతితో గ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 20 : మండలంలోని మార్చాలకు చెందిన ముత్యాలమ్మ శుక్రవారం మృతి చెందింది. ఈ సందర్భం గా గ్రామ బీఆర్ఎస్ నాయకులు, పెద్దలు ముత్యాలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.4 వేల ఆర్థిక సాయం అందజేశా రు. పరామర్శించిన వారిలో నాయకులు వెంకట్‌రెడ్డి, మల్లేశ్, పీఏసీసీఎస్ డైరక్టర్ పుల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కృష్ణారెడ్డి, వార్డు సభ్యుడులింగం, పెద్దలు బాలయ్య, మదన్‌మోహన్‌రావు, నిజాం,తాజుద్దీన్,రవి,కిశోర్, విజయ్ ఉన్నారు.